వైభవంగా అమ్మవారి శోభాయాత్ర


జడ్చర్ల ఊరేగింపులో యువతుల నృత్యం

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో దేవినవరాత్రి వేడుకలు ముగిశాయి. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను కొన్నిచోట్ల సోమవారం, మరి కొన్నిచోట్ల మంగళవారం నిమజ్జనానికి తరలించారు. ఆలయాల్లోనూ ప్రత్యేకపూజలు చేశారు.
జిల్లా కేంద్రం బ్రాహ్మణవాడీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారు ఉదయం కనకదుర్గా దేవి, సాయంత్రం లలితాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం రాత్రి అమ్మవారి విజయయాత్ర వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్రశర్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండ వెంకటేశ్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి నాగరాజు, ఎదిరె ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్లలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. మహిళల కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు ముందుకు సాగింది. కేరళ నుంచి వచ్చిన బృందం నృత్యాలు అలరించాయి. ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రామకృష్ణ, యువజనసంఘం అధ్యక్షుడు ప్రవీణ్, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.
మహ్మదాబాద్ పరిధిలో గ్రామాల్లో నిమజ్జన ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.
కొకుంట్ల వేడుకల్లో సర్పంచ్ స్వప్న, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్‌ఎంపీపీ సుజాత పాల్గొన్నారు.
దేవరకద్ర పట్టణంలో గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న దుర్గామాతను మంగళవారం నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపులో కోలాట ప్రదర్శనలు, బొడ్డెమ్మలు వేశారు. అనంతరం చెరువులో అమ్మవారిని నిమజ్జనం చేశారు.


నవాబుపేటలో..


కొకుంట్లలో దుర్గామాత ఊరేగింపు

నవాబుపేట మండల కేంద్రంలో జైగణేష్ ఉత్సవ సమితి, కన్యాకపరమేశ్వరీ దేవాలయంలో ఏర్పాటు చేసిన కాళికాదేవి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వెళ్లి నిమజ్జనం చేశారు. అంతకుముందు అమ్మవారి చీరల వేలం నిర్వహించారు. సర్పంచ్ గోపాల్‌గౌడ్, మార్కెట్‌చైర్మన్ లక్ష్మయ్య, రామనోహర్‌రాజు, శ్రీరాములు, సుధాకర్‌జీ, రామకృష్ణ, లోకిరేవు వెంకటేష్, ఆంజనేయులు, కృష్ణయ్య, సంతోష్, బాల్‌రాజ్, సత్యం, బాస్కర్, శ్రీనివాస్, రఘు, వెంకటేష్, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.


జడ్చర్లలో కేరళ బృందం నృత్యాలు


దేవరకద్రలో..

దసరా పేరుతో 'కోడ్' ఉల్లంఘన

- విచ్చలవిడిగా బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

గండేడ్: దసరా పేరుతో మద్యం విక్రయాలకు ఉమ్మడి మండల పరిధిలో అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఎన్నికల కోడ్ ఉన్నా యథేచ్ఛగా వైన్ షాపుల యాజమాన్యాలతో, బెల్ట్‌షాపు నిర్వాహకులు కుమ్మక్కై మద్యం విక్రయాలు చేపట్టారు. అధికధరలకు విక్రయించి అందినకాడికి సొమ్ము చేసుకున్నారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కోడ్ పట్టించుకోకుండా మద్యం విచ్చల విడిగా విక్రయిస్తుంటే పట్టించుకోకుండా ఉండడమేంటని పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి మండల పరిధిలో 49 గ్రామపంచాయతీలు, మూడు వైన్ షాపులు ఉన్నాయి. కానీ ఆయా గ్రామాల్లో రెండు వందలకు పైగా బెల్ట్ షాపులు నిర్వహణ సాగుతోంది. కోడ్ నియమావళి ప్రకారం గ్రామాల్లో మద్యం విక్రయాలకు అనుమతి లేదని ఎక్సైజ్ అధికారులు మొదట్లో తెలిపారు. విక్రయదారులను సైతం హెచ్చరించారు. కానీ అది నామమాత్రమే అని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అంటున్నారు. దీనికి తోడు అధికధరలకు విక్రయాలు సాగినట్లు పేర్కొంటున్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయించడంతో పాటు సిట్టింగ్‌లు కూడా కొనసాగినట్లు సమాచారం. ఓవైపు సివిల్, మరోవైపు ఎక్సైజ్ పోలీసులు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించరాదని, దాబాల్లో సిట్టింగ్‌లకు అనుమతులు ఇవ్వరాదని, పూర్తిగా కట్టడి చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో మద్యంపై నియంత్రణ లేకుండా పోతోందని పలువురు చెబుతున్నారు. ఉమ్మడి మండల పరిధిలోని పగిడ్యాల్, బల్సుర్‌గొండ, కొంరెడ్డిపలి, నంచర్ల , మహమ్మదాబాద్, మొకర్లాబాద్, గాదిర్యాల్ తదితర గ్రామాల్లో ఈ తంతు నిరాటంకంగా కొనసాగుతున్నదని అంటున్నారు.
ఎక్కడ పర్యవేక్షణ, తనిఖీలు లేవని, ఇప్పటికైనా అధికారులు మద్యం విక్రయాలను అరికట్టాలని కోరుతున్నారు.




మండలం పరిధిలో ఓ గ్రామంలో పరిస్థితి ఇలా..

చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎలక్షన్ కోడ్ కారణంగా ఏ గ్రామంలోనూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపట్టరాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే మూల్యం తప్పదు. బెల్ట్ షాపుల్లో, దాబాల్లో మద్యం విక్రయించిన వారితో పాటు తాగిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం. ఎవరిని ఉపేక్షించేది లేదు.

– బాలకృష్ణ, ఎక్సైజ్ సీఐ, కోస్గి

రేవంత్‌రెడ్డి సీఎం కావాలని పూజలు

అడ్డాకుల: మండలంలోని కందూర్ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రేవంత్‌రెడ్డి సీఎం కావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రధాన అనుచరుడు విజయ్ కుటుంబంతో సహా నాయకులు ఆలయానికి వచ్చారు. రేవంత్‌రెడ్డి సీఎం, దేవరకద్రలో జీఎంఆర్ ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, ఆంజనేయులుగౌడ్, బుచ్చన్నగౌడ్, దామోదర్‌రెడ్డి, మనోహర్, రాములు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వేములలో క్రికెట్ పోటీలు


వేములలో క్రికెట్ పోటీల్లో పాల్గొన్న యువకులు

అడ్డాకుల: మూసాపేట మండలం వేములలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు రవిరాజాచారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు వేముల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. చివరి రోజైన మంగళవారం విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.12వేలు, రెండో బహుమతి రూ.6వేలు, మూడో బహుమతి రూ.2వేలతో పాటు ట్రోఫీలను నిర్వాహకుడు రవిరాజాచారితో పాటు ఎంపీటీసీ సత్యనారాయణ విజేతలకు అందించారు.

అఖండ హరినామ సంకీర్తన


తిరుమలలో జానంపేట భజన బృందం

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని భజన బృందంతో పాటు జానంపేటకు చెందిన శ్రీవీరశివ కృష్ణ భజన మండలి సభ్యులు సోమవారం తిరుమలలో భజనలు చేశారు. టీటీడీ ఆహ్వానంతో అక్కడికి వెళ్లిన భజన బృందాలు అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని భజనలు చేశారు. కార్యక్రమంలో నర్సిములు, బాల్‌రెడ్డి, చెన్నయ్య, పెంటయ్య, శ్రీనివాసులు, నగేష్, బుచ్చిరెడ్డి, కొండన్న తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

సీడీ ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ రూరల్: నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి గురించి, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేసేలా సీడీని రూపొందించడం అభినందనీయమని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రచయిత, గాయకుడు సంజు భట్ స్వయంగా రాసి పాడిన 'వస్తున్నాడు పాలమూరు ప్రగతి ప్రదాత' పాట సీడీని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సిములు, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్ అలీ, బీఆర్ఎస్ నాయకులు నరేష్, ప్రతాప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లాకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య గత ఫిబ్రవరి 16న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ సభ్యత్వం ఉన్నందున రూ.2 లక్షల జీవిత బీమా చెక్కును ఆయన భార్య శాంతమ్మకు ఈనెల 23న తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

గుడిసె దగ్ధం

కోయిల్‌కొండ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటన కోయిలకొండ మండలం బూర్గుపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వడ్డె చెన్నయ్య నివాస గుడిసెలో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. దీంతో వంట సామగ్రితోపాటు దుస్తులు, రూ.18వేల నగదు, సర్టిఫికెట్లు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, బాధితుడికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ భరత్‌గౌడ్ తెలిపారు.

ఆరు గ్యారెంటీలతో నూరు సీట్లు

మహ్మదాబాద్: ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ నూరు సీట్లు సాధిస్తుందని.. పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నంచర్ల, చౌదర్‌పల్లి, కుచ్చమీది తండాల్లో పర్యటించారు. కేసీఆర్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, మాజీ ఎంపీపీ శాంతిబాయి పాల్గొన్నారు.
దేవరకద్ర రూరల్: నాగారంకి చెందిన 25 కుటుంబాలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు.
దేవరకద్ర రూరల్: మండలంలోని గోపన్‌పల్లితో పాటు, కొకుంట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, ఆంజనేయులు, నరసింహ రెడ్డి, కోట్ల శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వరుణ్ రెడ్డి, అక్షయ్‌రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రూ.1,00,116కు అమ్మవారి కలశం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : పాలకొండలో దుర్గామాత విగ్రహం వద్ద చివరిరోజు మంగళవారం అమ్మవారి కలశం వేలం పాట నిర్వహించారు. రూ.1,00,116కు జుర్రు సత్యంయాదవ్ కలశాన్ని దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి నిమజ్జన వేడుక నిర్వహించారు. కౌన్సిలర్ మూషా నరేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు సురేందర్ యాదవ్, రాఘవేంద్రచారి, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో జడ్జి



అడ్డాకుల: మండలంలోని కందూర్ రామలింగేశ్వరస్వామిని సోమవారం జడ్చర్ల జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధాన ఆలయంలో శివలింగానికి అభిషేకం, గౌరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. అడ్డాకుల ఎస్‌ఐ మాధవరెడ్డి దంపతులు సైతం స్వామివారి దర్శనం చేసుకున్నారు. రాచాలకు చెందిన సింగిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఓ రాజేశ్వరశర్మ, అనంతశర్మ, సాయిబాబా, రమేష్ యాదవ్, శ్రీశైలం చారి, బుచ్చన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

గెలుపు ఖాయం



నవాబుపేట: తెలంగాణలో మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం లోకిరేవుకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, బీఆర్ఎస్ యూత్ మండల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చెన్నయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

భూత్పూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని బండమీది తండా, మండలంలోని మద్దిగట్ల, ఎల్కిచర్లలో పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడలేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో సాగు, తాగునీరుతో పాటు అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు, కులవృత్తులు, రైతులకు పార్టీలకు అతీతంగా అందించామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుక


రాయపల్లిలో బతుకమ్మలతో మహిళలు


బతుకమ్మతో చిన్నారి

రాజాపూర్ : మండల పరిధిలోని రాయపల్లిలోని దుర్గామాతను గ్రామస్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం భజనలు, కోలాటాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం పంచాయతీ కార్యాలయం వద్ద బతుకమ్మలతో మహిళలు చిన్నారులు బొడ్డెమ్మలు వేశారు. సర్పంచ్ గంగాధర్‌గౌడ్ బతుకమ్మలను చక్కగా తయారు చేసిన వారికి బహుమతులను అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కప్పేరి బచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పండుగ పూటా పస్తులే!

- పాల బిల్లులు ఇవ్వడం లేదని పాడి రైతుల ఆవేదన

రాజాపూర్: దసరా పండుగను అందరూ సంతోషంగా నిర్వహించుకొంటే మండల పరిధిలోని బీబీనగర్‌లో పాడి రైతులు మాత్రం పాలు పోసిన బిల్లులు రాకపోవడంతో పస్తులు ఉండక తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకర్లతో వారు మాట్లాడారు. పాడిని నమ్ముకుని ఉదయం, రాత్రి రెండు పూటలా విజయాడైరీకి పాలుపోస్తే అన్ని గ్రామాల రైతులకు బిల్లు ఇచ్చి తమను మాత్రం విస్మరించారని వాపోయారు. సర్పంచ్ గోవింద్‌నాయక్ మాట్లాడుతూ తమ గ్రామానికి మాత్రమే బిల్లు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రూ. 3.09766 లక్షల బిల్లు ఆపారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయంపై డైరీ డిప్యూటీ డైరెక్టర్ కవితకు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వడం లేదని.. జడ్చర్ల బీఎంసీయూ వాళ్లకు ఫోన్ చేస్తే తమ చేతుల్లో ఏమీ లేదని చేతులు ఎత్తేస్తున్నారని వాపోయారు.

వైభవంగా విజయద'శమీ'


మూసాపేటలో..


మన్యంకొండలో శమీ పూజ చేస్తున్న అర్చకులు


మిడ్జిల్‌లో రావణ దహనం


కురుమూర్తి స్వామి ఆలయంలో శమీపూజ

సాక్షినెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు, గ్రామాల్లో దసరా ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. శమీవృక్షానికి పూజలు చేశారు. ఒకరికొకరు శమీ పెట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
రాజాపూర్ మండల కేంద్రంతో పాటు, తిర్మలాపూర్, చొక్కంపేట్, రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో వేడుకలు జరిగాయి.
మిడ్జిల్ పరిధిలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు బతుకమ్మ ఆడారు. శమీవృక్షానికి పూజలు చేశారు. ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.
నవాబుపేట మండలం పరిధలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయం, కొల్లూర్, కూచూర్, యన్మన్‌గండ్ల, చౌడూర్, గ్రామాల్లో శమీ పూజలు చేశారు.
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శమీపూజ నిర్వహించారు. కవి కుంచకూరి బుచ్చిలింగం విజయదశమి విశిష్టత వివరించారు. వీహెచ్‌పీ, బీఆర్ఎస్ తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయం, సకలదేవతల ఆలయం, లలితాంబికా ఆలయం, గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం, రాంమందిరం, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంతో పాటు అన్ని గ్రామాల్లోనూ శమీపూజ, కొన్ని చోట్ల శకటోత్సవం నిర్వహించారు.
భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
బాలానగర్ మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.
గండేడ్ మండల పరిధిలో జరిగిన వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్, లీగల్ సెల్ అడ్వయిజర్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.
కోయిల్‌కొండ మండల పరిధిలోని శేరివెంకటాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.
దేవరకద్ర మండల కేంద్రంలో దసరా ఉత్సవాల్లో భాగంగా రావణాసుర దహనం చేశారు.
మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని గ్రామాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. కోడూర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బి.శ్రీకాంత్‌గౌడ్, మల్లు రమ్య, చంద్రకళ, ఊషన్న, గంగాపురి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామి ఆలయంలో..
కురుమూర్తి స్వామి ఆలయంలో మంగళవారం విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్దాల మండపం సమీపంలో శమీ పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో..
విజయ దశమి సందర్భంగా మన్యంకొండ దేవస్థానంలో శమీ పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్‌కుమార్, అళహరి రామకృష్ణ, కార్యనిర్వహణాధికారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


గంగాపురంలో పల్లకీసేవ


అన్నాసాగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


శేరివెంకటాపూర్ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి


మన్సూర్‌పల్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


మోతీఘణాపూర్‌లో ర్యాలీ..


ఓబ్లాయిపల్లిలో దసరా వేడుకలు